క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

వేములవాడరూరల్: వేములవాడ రూరల్ మండలంలోని మర్రిపల్లి, మల్లారం, చెక్కపల్లి సబ్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని రూరల్ ఏఈ నగేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. మల్లారం 132 కేవీ సబ్‌స్టేషన్‌లో ట్రాన్స్‌కో ఎన్‌పీడీసీఎల్ 33కేవీ మర్రిగడ్డ, రుద్రంగి, మల్లారం , నందికమాన్ ఫీడర్ల మరమ్మతుల కారణంగా విద్యుత్ నిలిపివేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

రుద్రంగి: మల్లారం 132/33 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మండలకేంద్రంలోని సబ్ స్టేషన్ పరిధిలోని రుద్రంగి, కొత్తపేట గ్రామాలకు మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు రుద్రంగి ఇన్‌చార్జ్ సెస్ ఏఈ మహేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

నూతన కార్యవర్గం



సమావేశమైన ఫెలోషిప్ సభ్యులు

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఫెలోషిప్‌ను సోమవారం ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలో ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, ముస్తాబాద్, వీర్నపల్లి మండలాల పాస్టర్లు సమావేశమయ్యారు. ఈ నాలుగు మండలాలను ఒక సర్కిల్‌గా ఏర్పాటు చేసి సంఘం అభివృద్ధి కోసం నూతన కార్యవర్గం(ఫెలోషిప్)ను ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా రత్నాకర్, అధ్యక్షుడిగా రాజేశ్, ఉపాధ్యక్షులుగా నతానియేల్, కార్యదర్శిగా హిజికియా, జాయింట్ కార్యదర్శిగా దేవానంద్, కోశాధికారిగా ఏసుదాస్, సలహాదారులుగా అబ్రహం, క్రీస్తుదాస్, పాల్, సామ్యూల్, ఐజేలను ఎన్నుకున్నారు.

మెట్ల నిర్మాణానికి భూమిపూజ

చందుర్తి : మండలంలోని లింగంపేట శివారులోని పెద్దగుట్టపై ఏర్పాటు చేసిన బుద్ధవిగ్రహం వద్దకు వెళ్లేందుకు మెట్ల నిర్మాణానికి బుద్ధవిహార్ కమిటీ ఉపసాకులు కొమ్ము రమేశ్ సోమవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో చార్వక ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు దప్పుల అశోక్, బుద్ధ విహార్ కమిటీ సలహాదారుడు ఉచ్చిడి రాజిరెడ్డి, చీటి విద్యాసాగర్‌రావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి , బర్క గోపాల్, వర్కింగ్ సభ్యులు ఇందూరి రాములు, ఎన్నం లింగయ్య, సూపర్‌వైజర్ మ్యాకల మునీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వసంతోత్సవం



వసంతోత్సవంలో పాల్గొన్న భక్తులు

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో సోమవారం హోలీ పండుగ సందర్భంగా వసంతోత్సవ డోలోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు బీట్కూరి నవీన్‌చారి మంత్రోచ్ఛరణల మధ్య భజన కార్యక్రమం నిర్వహించారు. ఏటా హోలీ పండుగ రోజు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గడ్డం జితేందర్, వైస్ చైర్మన్ గంట వెంకటేశ్‌గౌడ్, వేద పండితులు గోపాల్‌చారి, సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

అక్కపల్లిలో అంధకారం

- ఎనిమిది గంటలపాటు నిలిచిన విద్యుత్ సరఫరా
- పట్టించుకోని సెస్ అధికారులు



ఎల్లారెడ్డిపేట: మండలంలోని అక్కపల్లిలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో అంధకారం నెలకొంది. సుమారు ఎనిమిది గంటలపాటు గ్రామానికి విద్యుత్ నిలిపివేసినా సెస్ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపించారు. ఇటీవల తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతున్నా అధి కారులు పట్టించుకోవడం లేదు. సెస్ అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసస్తూ సబ్‌స్టేషన్ ఎదుట గ్రామస్తులు బైఠాయించారు. వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని, లేకపోతే ఇక్కడి నుంచి కదిలేదిలేదని హెచ్చరించారు.



నిరసన తెలుపుతున్న గ్రామస్తులు



రుద్రంగిలో హోలీ వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు



వేములవాడ: రాజన్న ఆలయం ముందు హోలీ సంబరాల్లో పాల్గొన్న పట్టణ ప్రజలు



ఇల్లంతకుంట: వేడుకల్లో ఎంపీపీ వెంకట రమణారెడ్డి, తదితరులు



వేములవాడఅర్బన్: నాంపల్లిలో హోలీ సంబరాల్లో యువకులు

సంబురంగా హోలీ

హోలీ వేడుకలను సోమవారం సంబరంగా జరుపుకున్నారు. చిన్నారులు, యువత కేరింతలు కొడుతూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో హోలీ వేడుకలను చిన్నా, పెద్ద తేడా లేకుండా అన్ని వయస్సుల వారు ఆనందోత్సాహాల మధ్య వేడుకల్లో పాల్గొన్నారు. కోలాటంతోపాటు డీజే పాటలకు అనుగుణంగా యువత నృత్యం చేస్తూ సంబరాల్లో మునిగితేలారు. అనంతరం ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వేములవాడలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, ఆయా మండలాల్లో నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

– వేములవాడ/సిరిసిల్ల కల్చరల్/వేములవాడరూరల్/ వేములవాడ అర్బన్/తంగళ్లపల్లి/ఇల్లంతకుంట/ గంభీరావుపేట /కోనరావుపేట/ బోయినపల్లి/ఎల్లారెడ్డిపేట/రుద్రంగి, ముస్తాబాద్/వీర్నపల్లి:



ఎల్లారెడ్డిపేటలో సంబరాల్లో పాల్గొన్న నాయకులు



కోనరావుపేట: పల్లిమక్తలో హోలీ వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు



తంగళ్లపల్లి: మండెపల్లి వృద్ధాశ్రమంలో రంగులు పూసుకుంటున్న మహిళలు



సిరిసిల్ల కల్చరల్: గాంధీ చౌక్ వద్ద హోలీ వేడుకల్లో పాల్గొన్న పట్టణ ఫొటో గ్రాఫర్స్ యూనియన్



వేములవాడ: రంగులు పూసుకుంటున్న చిన్నారులు



ఇల్లంతకుంట: హోలీ సంబరాల్లో ఎమ్మెల్యే కవ్వంపల్లి, నాయకులు



బోయినపల్లి: తడగొండలో ..



ఎల్లారెడ్డిపేట పోలీస్‌స్టేషన్‌లో హోలీ సంబరాల్లో సిబ్బంది, నాయకులు



ముస్తాబాద్: మొర్రాయిపల్లెలో..



గంభీరావుపేటలో...



వీర్నపల్లి మండలకేంద్రంలో..

అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు



రుద్రంగి: అయ్యప్ప ఆలయంలో పూజలు చేస్తున్న వేద పండితులు

బోయినపల్లి(చొప్పదండి): మండలంలోని వరదవెల్లి గుట్టపై గురు దత్తాత్రేయ స్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మిడ్‌మానేరు ప్రాజెక్టులో నీరు తగ్గడంతో ఆలయానికి వెళ్లేందుకు అడ్డంకులు లేకుండా పోయాయి. దీంతో పెద్దసంఖ్యలో భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

రుద్రంగి: మండలకేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు భారీగా తరలి వచ్చి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. డీసీసీ కార్యదరి చెలుకల తిరుపతి, పెద్దఎత్తున భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: మండలకేంద్రంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్పస్వామి ఆలయంలో ఉత్తర నక్షత్ర పూజలను రాజుగురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయం గణపతి హోమం, స్వామివారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలతో స్వామివారిని కొలిచి మొక్కులు చెల్లించుకున్నారు. స్వాములు దేవేందర్, బాలాజీ, మహేశ్, ఎల్లం, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

చెత్త తొలగింపు



చెత్త తొలగిస్తున్న సిబ్బంది

సాక్షి స్పందన

ముస్తాబాద్: మండల కేంద్రం శివారులోని పోతుగల్ రహదారిలో పేరుకుపోయిన చెత్తను పంచాయతీ అధికారులు తొలగించారు. 'రోడ్డు పక్కనే చెత్త' అనే శీర్షికన సోమవారం సాక్షిలో కథనం ప్రచురితమైంది. స్పందించిన బిల్ కలెక్టర్ నరేశ్ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది రోడ్డుకిరువైపులా ఉన్న చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా డీపీవో వీర బుచ్చయ్య మాట్లాడుతూ ప్రజలు చెత్తను ఆరు బయట వేయొద్దన్నారు. చెత్తను గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌లో వేయాలన్నారు. రహదారుల వెంబడి చెత్త వేస్తే జరిమానా విధిస్తామన్నారు.

ఘనంగా నృసింహుడి కల్యాణం



పూజల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రుద్రంగి: మండలకేంద్రంలోని శ్రీ లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో సోమవారం నృసింహుని కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జెడ్పీటీసీ గీట్ల మీనయ్య స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. గంగపుత్ర సంఘం అధ్యక్షుడు దేశవేని ధర్మేందర్, సభ్యులు దేశవేని భూమయ్య, శ్రీనివాస్, భూమేశ్, ఎల్ల గంగాధర్, విక్రమ్, వినోద్, రాజశేఖర్, నర్సయ్య, గంగాధర్, గంగారాం , నాయకులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



ఠారెత్తిస్తున్న ఎండలు..

గంభీరావుపేట(సిరిసిల్ల): మార్చిలోనే ఎండలు మండుతన్నాయి. భానుడి భగభగలకు ప్రజలు మధ్యాహ్నం 12 గంటల్లోపే ఇళ్లకు చేరుతున్నారు. ఫలితంగా రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారి కర్ఫ్యూను తలపిస్తున్నాయి. గంభీరావుపేట మండలకేంద్రంలో సోమవారం ప్రధాన కూడలి ఇలా బోసిపోయి కనిపించింది.

'బోనస్'పై బోలెడు ఆశలు

- ఎన్నికల్లో క్వింటాల్ ధాన్యానికి రూ.500 ఇస్తానన్న కాంగ్రెస్ పార్టీ
- యాసంగిలోనైనా అందుతుందో.. లేదోనని రైతుల ఆందోళన
- చేతికొస్తున్న వరిపంట
- కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అధికారుల కసరత్తు



గంభీరావుపేటలో సాగుచేసిన వరిపంట

గంభీరావుపేట(సిరిసిల్ల): కాంగ్రెస్‌పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు క్వింటాల్ వరి ధాన్యానికి రూ.500 బోనస్ అందుతుందో లేదోనని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. రైతులు పండించిన వరి ధాన్యానికి క్వింటాల్‌కు బోనస్‌గా రూ.500 చెల్లిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ప్రస్తుతం యాసంగి వరి పొలాలు చేతికొస్తున్నాయి. జిల్లావ్యాప్తంగా యాసంగిలో దాదాపు లక్షా 75వేల ఎకరాల్లో వరి సాగైనట్లు వ్యవసాయశాఖ అధికారుల అంచనా. జిల్లాలో కాళేశ్వరం జలాలలతో పాటు 24గంటల ఉచిత విద్యుత్, మిడ్‌మానేరు, ఎగువమానేరు, అనంతారం ప్రాజెక్టు, చెరువులు, వ్యవసాయ, బోరుబావుల ఆధారంగా యాసంగిలో ఆశాజనకంగా వరి పంటలు సాగుచేశారు. గత వానాకాలం సాగుకు సంబంధించి ప్రభుత్వం కొలువుదీరిన కొన్ని రోజులకే పంట చేతికి అందింది. దీంతో బోనస్ చెల్లించడం కుదరలేదు. ఇక యాసంగి సీజన్‌లోనైనా బోనస్ అందుతుందని అన్నదాతలు ఆశతో ఎదురుచూస్తున్నారు.

కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు

ఏప్రిల్ మొదటివారం నుంచి వరికోతలు జోరందుకోనున్నాయి. ప్రభుత్వం ఇప్పటికే క్వింటాల్ వరి ధాన్యానికి రూ. 2,203 మద్దతు ధర చెల్లిస్తోంది. ఇప్పుడు ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తే తమకు మరింత లబ్ధి చేకూరుతుందని రైతులు భావిస్తున్నారు. జిల్లావ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసే పనిలో అధికార యంత్రాంగం నిమగ్నమైంది. అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటుంది.

బోనస్ చెల్లించాలి



ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీ మేరకు క్వింటాల్ ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వాలి. ఎన్నికల కోడ్ కారణంగా బోనస్ చెల్లించకుండా ఉండొద్దు. ఎన్నికల కమిషన్ అనుమతి తీసుకొని బోనస్ చెల్లించాలి.

– కొక్కు దేవేందర్ యాదవ్, బీజేపీ రాష్ట్ర నాయకుడు, గంభీరావుపేట

నష్టపరిహారం అందించాలి



వడగళ్ల వానతో పంటలు నష్టపోయాం. ప్రభుత్వం పంటలకు నష్టపరిహారం చెల్లించాలి. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు క్వింటాల్‌కు రూ.500 బో నస్ ఇస్తే కొంతఊరట క లుగుతుంది.సర్కారు రైతులకు అండగా ఉండాలి.

– కృష్ణారెడ్డి, రైతు, గంభీరావుపేట

పేదలకు అన్నదానం

వేములవాడ : రాజన్న ఆలయ ప్రాంతంలో ఉండే పేదలకు వైై వేములవాడ ట్రస్ట్, అయ్యప్ప ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం పేదలకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రతినిధులు మధు మహేశ్, తాళ్లపల్లి ప్రశాంత్, రఫీక్, గుమ్మడి కుమార్, ప్రసాద్, రాహుల్, నూగూరి మహేశ్, రాచర్ల శ్రీనివాస్, కూరగాయల శ్రీశైలం, బాలరాజు, సంపత్, సంతోష్, రాకేశ్, తదితరులున్నారు.

జీమార్ట్ నిర్వాహకులపై దాడి

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): జీమార్ట్ సూపర్ మార్కెట్ నిర్వాహకులపై దాడిచేసి గాయపర్చిన ఘటనలో పోలీసులు సోమవారం ఇద్దరిపై కేసునమోదు చేశారు. ఏఎస్సై కిషన్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రాచర్ల గుండారంకు చెందిన నర్సింలు, డేవిడ్ సూపర్ మార్కెట్‌కు వచ్చి కోడిగుడ్లు కావాలని అడిగారు. షాపు నిర్వాహకుడు కోడిగుడ్లు లేవని తెలపగా అప్పటికే మద్యంమత్తులో వారు బీరుసీసాతో దుకాణంలోకి వచ్చారు. అసభ్యపదజాలంతో దూషించడంతో పాటు చంపుతామని బెదిరించారు. అనంతరం వారిపై దాడిచేశారు. దీంతో జీమార్ట్ నిర్వాహకుడు జలపతిరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు నర్సింలు, డేవిడ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై పేర్కొన్నారు.